## మూడమి అనగా

సూర్యునితో సంభందించిన ప్రతి గ్రహము కాంతి హీనమై ఉండును. అట్టి గ్రహములు శుభఫలములు నీయవు. దీనినే గ్రహమునకు అస్థాంగత దోషము అంటారు. అనగా సూర్య సంభందము వలన గ్రహమునకు అస్థంగత దోషము పట్టు ను కాని గురు - శుక్రులు అస్థంగతులైనపుడు ఆకాశమున నక్షత్ర రూపముగా మనకు కనపడరు. ఏయే దినములలో గురు - శుక్రులు మనకు కనబడరో ఆ దినములకు మూడమి అనే పేరు. హిందువులు ఆ దినములలో శుభ కార్యములు చేయరు. గురు - శుక్రులు బ్రాహ్మణ జాతికి చెందినవి. గురు మౌఢ్యమి శుక్ర మౌఢ్యమిని మనవారు ఎక్కువగా పాటింతురు. గురు - శుక్రులలో ఒకరు అస్తమించి వుండగా రెండవ వారు వుచ్చములో గాని, మిత్ర క్షేత్రవర్తియై గాని ఉన్నచో మౌఢ్య దోషము లేదు

## మౌఢ్యమి నందు చేయతగని పనులు

గురు - శుక్రులలో ఎవరైనను అస్థంగతుడు అగుచుండగా దీర్ఘాయువును కోరు వారు బావి, కొలను, చెరువు త్రవ్వుట , యాగము, గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ట, వివాహ, ఉపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణ వేద, మహాదానములు, వనములు స్థాపించుట పుణ్యతీర్ధములు సేవించుట, నూతన మంత్రానుష్టానము చేయుట, పట్టాభిషేకములు మొదలగు పనులు చేయరాదు.

చౌలాది కర్మలు, జన్మ మాస, జన్మ నక్షత్రము అందును, అధిక, క్షయ మాసములందు అపూర్వ దేవతా, తీర్థాదర్శనార్ధము వేల్లరాడు, అనావృట తీర్ధ స్నానము విందృము. గృహప్రవేషములు, షోడశ మహాదానములు, నూతన వధూ ప్రవేశము, సోమయాగము, కేశఖండనము, నవాన్న భక్షణము, చాతుర్మాస్య వ్రతములు, సమావర్థానము, మంత్రగ్రాహన దీక్ష, దంత, రత్న భూషనాది కృత్యములు, సన్యాస స్వీకారము మొదలగునవి గురు - శుక్ర మౌఢ్యములందు చేయరాదు.

# మౌఢ్యమి నందు చేయదగిన పనులు

ఆశ్లేష జ్యేష్ట, మూల మొదలగు గండ నక్షత్రములందు, శాంతులకును, రోగసమ్బన్ధమైన జప హోమాదులకు, గ్రహ శాంతికి, అభిషేకము, అన్ని వ్రతములు, మాస ప్రయుక్తమగు పుంసవనాది కార్యములకును గురు - శుక్ర మౌఢ్యదోషము లేదు. నిత్య యానము, జీర్ణ గృహప్రవేశము, సంకీర్ణజాతివారి శుభ క్రియలు, అన్నప్రాశన వరకు గల సప్త కర్మలు మౌఢ్యమందు చేయవచ్చును.

శుభకర్మల ననుసరించి ప్రతి సంవత్సరము చేయు దేవతా పూజలు, గయ, గోదావరులందును, శ్రీశైల మందును, చంద్ర, సూర్య గ్రహణములందును, ఆయన సంక్రాంతులందును, మేష తులా సంక్రమణలందును, చాతుర్మాస్య వ్రతములందును, ఉత్సవములందును, సీమంత, ఋతు కర్మలందును మౌఢ్యదోషము లేదు. వుపాకర్మ, శ్రావణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి, దేవా దోలారోహనము, హేమంతోత్సవము, సర్ప బలి, అష్టకా స్రాధము, ఈశానబలి మొదలగు వాటికి మౌఢ్య దోషము లేదు.